# సీఎం కేసీఆర్ సభ సక్సెస్

- ప్రజాశీర్వాద సభకు తరలొచ్చిన అశేష జనవాహిని
- గులాబీ శ్రేణుల్లో ఫుల్ జోష్



సభలో నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు

మక్తల్ (ఊట్కూర్), నవంబర్ 6: మక్తల్ పట్టణంలో ఎల్లమ్మకుంట గార్లపల్లి రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్ అయ్యింది. సభకు అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు తరలిరా వడంతో గులాబీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నిండింది. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు నియోజకవర్గంలోని ఆత్మకూర్, అమరచింత, ఊట్కూర్, నర్వ, మాగనూర్, కృష్ణ మండలాలతో పాటు మక్తల్ పరిసర గ్రామాల నుంచి జనం తండోప తండాలుగా తరలివచ్చారు. మహిళలు, వృద్ధులు, రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలి రావడంతో సభా ప్రాంగణం పడమటి అంజన్న జాతరను తలపించింది. గ్రామాల నుంచి ప్రజలు, డోళ్లు, డప్పులతో తరలిరాగా మక్తల్ పట్టణం డప్పు చప్పుళ్ల మోత మోగింది. మెడలో బీఆర్ఎస్ కండువా, చేతిలో గులాబీ జెండాతో యువతీ యువకులు, మహిళలు కేరింతలు కొడుతూ రహదారుల వెంబడి నృత్యం చేశారు. జై తెలంగాణ.. జైజై కేసీఆర్..చిట్టెం రామన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. నాయీబ్రాహ్మణులు బ్యాండు మేళాలు, గిరిజన మహిళల నృత్యాలతో ఉత్సవ వాతావరణం నెలకొంది. ప్రజా ఆశీర్వాద సభకు హాజరై ప్రజలకు కూర్చున్న చోటుకే బీఆర్ఎస్ కార్యకర్తలు నీళ్ల బాటిళ్లను అందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సీఎం కేసీఆర్‌ను చూపించేందుకు వెంట తీసుకురావడంతో వారు సంబురపడి నృత్యం చేశారు. సాయంత్రం 5:15 గంటలకు హెలిప్యాడ్ నుంచి నేరుగా సభా ప్రాంగణానికి చేరుకోగానే సీఎం కేసీఆర్ వేదికపై నుంచి ప్రజ లకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ అభి మాన నేత గులాబీ దళపతికి ఈలలు, చప్పట్లతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కుర్చీలు పూర్తిగా నిండి వేలాది మంది సభ వెలుపలనే ఉండి కేసీఆర్ ప్రసంగాన్ని ఓపికగా విన్నారు. 5:20 గంటలకు సీఎం ప్రసంగాన్ని ప్రారంభించి 5:25 కు ముగించారు. ప్రజలు ఎన్నికల్లో విచక్షణతో ఓటు వే యాలని కోరారు. పాలమూరు జిల్లాను కాంగ్రెస్ పార్టీ నాషనం పట్టించిందని, వాల్మీకి బోయలను ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండే రోజున ఆంధ్ర బోయలను ఎస్టీలుగా పెట్టి మన తెలంగాణ బోయలను మాత్రం బీసీలుగా పెట్టారన్నారు. కాంగ్రెస్ మొదటి ముఖ్యమంత్రి చేసిన పాపమే మనం నేటికి బాధపడుతున్నామని చెప్పారు. సంగం బండ, భీమా ప్రాజెక్టు పనులను ఏండ్ల తరబడి పెండింగ్‌లో పెట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాతనే ప్రాజెక్టును పూర్తి చేసుకుని అతి ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించుకున్నామన్నారు. మక్తల్ కూడా నెంబర్ వన్ స్థానంలో ఉండటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే (చిట్టెం రామ్మోహన్‌రెడ్డి) మాట జర గట్టిగా ఉంటది కానీ మనసు మాత్రం వెన్నలాంటిదని చెప్పగానే ప్రజలు ఈలలు, చప్పట్లతో కేరింతలు కొట్టారు. అర్ధరాత్రి అయినా మక్తల్ చేరుకుంటారని హైదరాబాద్‌లో ఉండే వ్యక్తి కాదన్నారు. ఎమ్మెల్యే హయాంలో మక్తల్ బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించిందని మెచ్చుకున్నారు. హెలికాప్టర్ మొరాయించడంతో కనీసం మీ అందరినీ కలిసి సమస్కారం చేసి పోదామని వచ్చానని, 30 తారీఖున కారుగుర్తుకు ఓటేసి మీ ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు అయిన తర్వాత మీకు ఒక హామీ ఇస్తున్నాను...నేనే స్వయంగా మక్తల్ వస్తాను రామ్మోహన్‌రెడ్డి ఇంట్లోనే ఉంటాను ఒక దినం మొత్తం పార్టీ, నాయకులు, అధికారులతో గడిపి మక్తల్ తాలుకాలో ఉన్న పనులన్నీ కూడా స్వయంగా చేసి పెడతానన్నారు. రామ్మోహన్‌రెడ్డిని గతంకంటే 10 వేలు ఎక్కువ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం సతీమణి, రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరిత, ఎన్నికల ఇంఛార్జి ఆంజనేయగౌడ్, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ వేద రజిని, వివిధ మండలాల ఎంపీపీలు ఎల్కోటి లక్ష్మి, వనజ, జయరాములు శెట్టి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, జడ్పీటీసీలు అశోక్‌కుమార్‌గౌడ్, ఆత్మకూర్ మున్సిపల్ చైర్మన్ గాయత్రి, వెంకటయ్య, నాయకులు శ్రీనివాస్‌గుప్త, మహిపాల్‌రెడ్డి, నర్సింహాగౌడ్, అరవింద్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఆశిరెడ్డి, లలిత ముదిరాజ్, వివిద గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



సభకు తరలి వస్తున్న మహిళలు

## ఉదయం నుంచే వేచి ఉన్న జనం

తమ అభిమాన నాయకుడు, బీఆర్ఎస్ రథసారథి కేసీఆర్ కోసం వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఉదయం 11 గంటలకే సభా వేదిక వద్దకు చేరుకున్నారు. దేవరకద్ర, గద్వాల సభలను ముగించుకుని మక్తల్ సభకు వచ్చేందుకు సాయంత్రం 5 గంటలు దాటినా యువకులు, మహిళలు కుర్చీల నుంచి కదలకుండా కళాకారులు అమరచింత డీసీ రాజశేఖర్ బృందం, మానకోట ప్రసాద్ ఆట పాటలకు గులాబీ జండాలతో నృత్యం చేశారు.

# సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



మక్తల్ 3వ వార్డు కౌన్సలర్ జగ్గలి రాములు ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్ అర్బన్, నవంబర్ 6: మక్తల్ మున్సి పాలిటిలోని ఎల్లమ్మకుంట గార్లపల్లి రోడ్డులో నిర్వహించిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు 1వ వార్డు కౌన్సిలర్ శ్వేతా విష్ణేవర్ధన్‌రెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ జగ్గలి రాములు, 5వ వార్డు కౌన్సలర్ మొగిలప్ప, 7వ వార్డు కౌన్సిలర్ జ్యోతీ రాజేశ్‌గౌడ్, 10వ వార్డు బీఆర్ఎస్ యువ నాయకుడు సాగర్, 12వ వార్డు కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్, వనయకుంట సర్పంచ్ నర్సింహులు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభి మానులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు రాధిక, కర్రెం కృష్ణ, మారుతి, అంజప్ప, మజర్, వసీం, సాదిక్, శివ తదితరులు తరలివెళ్లారు.

### అమరచింత నుంచి..

అమరచింత, నవంబర్ 6: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మక్తల్ పట్టణంలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివెళ్లారు.



కృష్ణ మండలం నుంచి..

### కృష్ణ..

కృష్ణ, నవంబర్ 6 : మక్తల్‌లో సోమవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి 200 వాహనాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ 4,000 మంది కార్యకర్తల తో తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమా వెంకట్‌రెడ్డి పాటిల్, జెడ్పీటీసీ అంజనమ్మపాటిల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌పాటిల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మోనేశ్, సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివప్ప, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### నర్వ నుంచి..

నర్వ, నవంబర్ 6: మండల కేంద్రంతో పాటు లంకాల, రాంపూర్, కుమార్‌లింగంపల్లి, ఉందెకోడ్, జంగంరెడ్డిపల్లి, పాతర్‌చేడ్, రాయికోడ్, రాజుపల్లి, కల్వాల, సీపూర్, కొత్తపల్లి, లక్కర్‌దొడ్డి, ఎల్లంపల్లి, పెద్ద కడ్మూర్, బెక్కర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, యాంకి, జక్కన్నపల్లి గ్రామాల నుంచి సోమవారం మక్తల్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

రాయికోడ్ గ్రామం నుంచి ఎంపీపీ జయరాములు, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పెద్దకడ్మూర్ నుంచి జెడ్పీటీసీ జ్యోతి కిరణ్ ప్రకాశ్‌రెడ్డి, విండో ఉపాధ్యక్షుడు, నర్వ నుంచి వైస్ ఎంపీపీ వీణావతి, కల్వాల నుంచి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి ఆయా గ్రామాల నుంచి సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు, పార్టీ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో డోలు, తప్పెట్లతో ర్యాలీగా సభకు తరలి వెళ్లారు. కల్వాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.



కౌన్సిలర్ మొగులప్ప ఆధ్వర్యంలో ..



అమరచింత మండలం నుంచి తరలివెళ్తున్న నాయకులు



నర్వ మండలం నుంచి...